# మంత్రాల శాస్త్రి

**శ్రీ ఆకెళ్ల శాస్త్రి**

ఆయన వాలకంచూస్తే ఎవరికైనా పక్కున నవ్వురాక మానదు. మొఖంలో ఒక పెద్ద దేశీ మామిడి పండుకి మచ్చవున్న పొడుంకాయ... అదంతా ఓసారిలో కళ్లా పీల్చేశక్తిగల ముక్కు...అవురు తవుకులాడే విఘ్నేశ్వరుడు బొజ్జ...చెవలకి వెళ్ళాడే కుండనాలు ...ముక్కు, కళ్లు మూసుకుని, పళ్లు బిగించి... గంట గణగణ వాయించేస్తున్నాడు. సగం ఒల్చిన అంటిపళ్లు ఒక చేత్తో దేవుడికి 'సమర్పయామి' అంటున్నాడు.

అతినిష్ఠ—ఒడలంతా విభూతిరేఖల మయం. ఆరూపాన్ని చూసేవారికి నయం, వినయం,...భయం! అన్నీ చెలరేగుతవి. పేరు 'మంత్రాలశాస్త్రి' (సహజ) గర్జనతో ఆయనసతి— పార్వతమ్మ—పాలు, మంత్రాలు, తంత్రాలు, కాలేదేమిటి!

మహా నైవేద్యం యిప్పుడు అంటూ ఇవతల కొచ్చింది. శాంతిస్వరూపులు—శాస్త్రిగారు...

'ఏమంటివి...(మొహం భార్యవేపు త్రిప్పి)... నా మంత్ర తంత్ర జపాదులు నీ కర్ణంబుల కంత కఠినం బుబలె తోచినవటే?' అని తీవ్రంగా అడిగాడు.

'మీ సంస్కృతం నాకేమి అర్థమవటం లేదు' ......

'అస్మత్భాషా పరిజ్ఞాన విశేషంబు నీవంటి శుంఠలకెట్లు తెల్లంబగు!'

'...ఎన్నిసార్లు చెప్పినా, ఆ...అస్మదు పిస్మదు ...వదలరు...'

'ఓసీ! నీవిటనుండి తొలంగుము. మత్జపంబుల కడ్డంబురాకుము...'

'పోనీండి... వెళ్ళిపోతాను... మీ పాండిత్యం అంతా నాదగ్గరేనా!...' (అని వెళ్లిపోతుంది)

*

భోజన మయింది. తాంబూలం బుగ్గనిండా బిగించేసి చాపమీద కూర్చుంటాడు భార్యతో కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ శాస్త్రిగారు.

'ఏమండీ! మీకీ 'మంత్రాలశాస్త్రి' పేరెలా వొచ్చిందండీ! చెప్పరూ?... చాలా రోజులయి అడుగుదా మనుకుంటున్నాను...కాని మరిచి పోతున్నాను' అని ఒక చిన్న ప్రశ్న వేసింది పార్వతమ్మ.

'ఓసీ!...తన్వీ!...అదంతయు పెద్దగాథ. విని యెదవా?'

'సంస్కృతంగా చెప్తే వినలేను'

'(చికాకుగా) ఇయ్యది సుద్ధాంధ్రంబు సంస్కృతంబు లేశంబయిన గనలేము...'

'ఉ...ఊ...అలా అయితే వద్దు'

'అబ్బబ్బ!...నేనట్లు మాటలాడజాల...జాల! కానిమ్ము...నీ చిత్తంబు'

అని శాస్త్రి బర్ర్ ర్...మని మోటారింజెనుకు మల్లేపొడు మెక్కించాడు...వొళ్లు చులకన పడింది. ...'ఇందువదనీ! మంజులవాణీ!! నీలవేణీ...'

'ఇదేమిటి! ఇలా ఆరంభం చేశారు?'

'కథ వినమని నిన్ను పిలుస్తున్నాను...'

'ఐతే చెబుదురూ మరి...ఈ విశేషణా లన్నీ యెందుకు!...'

'ఐతే విను...'

మొదటి విశేషం నాలోఉన్నది, భయం అంటే ఎరగను. దెయ్యాల కబుర్లంటే చాలా సరదా...శర్ధా!

చెప్పటానికి వేళలేదు... 18-20-... ఏండ్లొచ్చాయి... పండుయౌవ్వనం... దేహమంతానూ తన యౌవ్వన మదం వ్యాపించి వుండేది...మహా ఉషార్ గా వుండేవాణ్ని.

మాజట్టు వొకటివుండేది. అంతా అలాంటి యౌవ్వనులే... మా అందరిలో ఓ పిరికి పంద వుండేవాడు...'

'వాడికి పేరూ ఊరూ లేదూ!...'

'లేకేమి!... పూర్వము రక్కసుల నుక్కడగించి, నిఖిల భూమండలంబు ధర్మపరిపాలనంబు సేసి వెలగు శ్రీరామ చంద్రుసామంబే యీ మహనీయు నిది...'

'ఆపేరేమో రెండు ముక్కలలో తేల్చేరాదు! ...ఈ ఉపమానాలు దేనికి కథ కానీండి మరి...'

(ఇంతట్లో వీధితలుపు... 'శాస్త్రిగారూ!' అని ఎవరో తట్టారు. శాస్త్రిబొజ్జ వూపుకుంటూ పోయి తలుపు తీసేడు.)

వ్యక్తి:—'మంత్రాల శాస్త్రిగారిల్లిదేనా?'

శాస్త్రి:—అవును...ఇయ్యదియే.

వ్యక్తి:—ఆయన వున్నారా?

శాస్త్రి:—నన్ను ఈ వెరుంగవా!...మంత్రాల శాస్త్రియను నామంబరగు వాడను యేనే!...నీకేమి వలయు?

వ్యక్తి:—దండాలు, బాబూ!... తమరే!! మన్నించండి.

శాస్త్రి:—సరియే...మన్ననలకేమి!... జాలంబు సేయకనీ వచ్చుకంతంబు వివరింపుము.

వ్యక్తి:—చిన్న విషయంవున్నాది...మీ సహాయం అవసరం...మన్నించుతారని నమ్ముతాను.

శాస్త్రి.—చెప్పండి..... కాలాక్షేపం చేయ వలదు.

వ్యక్తి:—శాస్త్రిగారూ!...ఒక గంట క్రితం మా అన్నయ్యకి...ఏదో ఆవేశమయి నట్టయింది...ఎవరునువ్వు? అని అడుగుతే... దెయ్యాన్ని, భూతాన్ని, ...భేతాళాన్ని!..అని అరుస్తూంది. ఆవాలకం చూస్తే మాకు వడలు కంపించుతూంది.

శాస్త్రి:—ఓస్నస్స!... ఈ మాత్రంబునకే? విభూతి, రుద్రాక్షమాల, పట్టుకు వస్తాను.

*

'ఏమయిందడీ!...దెయ్యం వదిలిపోయిందా!... లేదా!...మీ మంత్రాలు గుణమిచ్చేయా!!'

'(దవడ తడుముకుంటూ) మంత్రాల శాస్త్రి నామంబు నాకువలదు, వలదు... దేవుడావలదు! శివుడా వలదు!!' (అని చతికిలబడతాడు.)

'ఏం! ఏంకొంపమునిగింది! చెప్పండి!!'

'విను, చెబుతాను...నేనా భూతంకడకుబోయి 'ఓసీ నీ వెవ్వతెవు? ఎందుల కిచ్చటకు వచ్చితివి!' అని అడిగితిని...అందుల కది, పండ్లు కండ్లు బిగించి, భూనభోంతరాళంబులునిండ, భీకరారావంలు గావించి,...'

'అబ్బబ్బ...ఏం సమాసాలు! ఏంభాష! ఇందులకేమీ కలా గర్వభంగ మయింది...ఆపాడు భాష మానరాదు!...సంస్కారకంగా మాటాడరాదు?...చెప్పం డేమయింది!'

'అట్లది... పాదరక్ష ప్రయోగంబు చేసినది. చెప్పుటకు సిగ్గు...చెప్పక విధిలేదు. ఉడుకు నీరంబం తెమ్ము. నాదవడకు కాచెదనువాపు తీయునట్టుల'

'ఐతే...నిజం సంగతి మీకేమీ మంత్రాలు రావు? మరీ 'మంత్రాలశాస్త్రి' పేరెలావచ్చింది?'

'అహా!...నిజం సంగతి నాకేమీ మంత్రంబులు రావు...దేవుడా, రావు!!...నాడాబులం జూచి మా వూరివారందరు 'మంత్రాలశాస్త్రి' యని పేరుపెట్టారు. అదివిని ఈవూరివారంతా నన్ను చంపుకు తింటారు... వెధవబాధ, కాదా! బాదా!!... (అని బోరున ఏడుస్తాడు)

'ఐతే వుండండి...వేణ్ణీళ్లుతెచ్చి కాస్తాను. ఇకముందైనా మీ మాయమంత్రాలు కట్టిపెట్టండి...'


# *SEXUAL LOVING BOOKS*

Sexual Beauty of the Female from thoroughly illustrated with 185 Photos, Rs. **4-8-0.** Sex Pictorial with Hundreds of Pictures. It contains 21 Chapters and also special secret pictures. Sealed in the end Rs. **4-8-0**



*Sex and the Girl of 18* It describes frankly everything pertaining to female sex. Sexual Love etc., with 40 illustrations Rs. **2**

*Rati Sastra:* This book contains a number of Sexual secrets and its vivid illustrations Rs. 1-12-0

| | | |
|---|---|---|
| ***Sex Orgains in Woman*** Illustrated | „ | 0-12-0 |
| ***Hidden Exercises of Enjoyment*** Illustrated | „ | 0-8-0 |
| ***Secrets of Sexual Science*** Illustrated | „ | 0-8-0 |
| ***Hidden Powers in Man 500 Pages*** | „ | 2-8-0 |
| ***Secret of Sexual Bliss*** Illustrated | „ | 1-0-0 |
| ***Female Sex Organ*** Illustrated | „ | 0-8-0 |

**T. R. ROYAL & CO.,**

**3, Krishnappa Naick Tank Street, G. T., MADRAS**